## రాజకీయ మందు

మొదటి పేజీ తరువాయి

నీటి పంపకంపై మరొక ట్రిబ్యునల్ ఏర్పాటు అయ్యే వరకు కృష్ణా వరద నీటిని వాడుకునే స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు వుందని; అయితే అందుకు కొత్తగా కట్టడాలు కట్టకూడదని; తదుపరి సమీక్ష సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఎంత వరద నీటిని వాడుకుని వుంటే, అంతటినీ దానికే కేటాయించాలని బచావత్ అవార్డు పేర్కొంటున్నది. అయితే దురదృష్టవశాత్తు ముప్పయ్యేళ్ల పాటు మన రాష్ట్రాన్ని పాలించిన నేతలు వరద నీటి వినియోగంపై శ్రద్ధ చూపలేదు. ఎన్టీ రామారావు గారు తెలుగుగంగ పథకం ప్రారంభించినా, దానికి చాలినన్ని నిధులు ఇవ్వకపోవడంతో ఇరవయ్యేళ్లుగా అది నిర్మాణం పూర్తి చేసుకోలేదు. ఇప్పుడు రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన జలయజ్ఞంలో ఈ ప్రాజెక్టులన్నిటికీ ప్రాణ ప్రతిష్ట జరిగింది. అనుకున్న ప్రకారం పనులు పూర్తి అయితే, మరొక రెండేళ్లలో, 2008 నాటికి కృష్ణా నీటితో రాయలసీమ బీడు పొలాలకు అభిషేకం చేయవచ్చు. అందుకోసమే పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ సామర్థ్యం పట్ల అంత పట్టుదలగా వున్నాడు ముఖ్యమంత్రి.

నెల్లూరు జిల్లాకు కూడా ఈ రెగ్యులేటర్ వల్ల ఎంతో ఉపకారం జరుగుతుంది. సోమశిల ప్రాజెక్ట్ పూర్తి అయి పాతికేళ్లు గడిచి పోతున్నా దాని ప్రయోజనం నెల్లూరు రైతాంగానికి అందుబాటులోకి రావడం లేదు. కృష్ణాకు వరద వచ్చిన సంవత్సరాలలో కూడా సోమశిలను నింపలేక పోతున్నారు. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ప్రస్తుత సామర్థ్యం 11వేల క్యూసెక్కులు మాత్రమే. దాని మీదుగా రోజుకు ఒక టిఎంసి మించి నీరు పారించలేరు. కృష్ణా వరద సాధారణంగా ఒకటి రెండు వారాలకు మించి వుండదు. పైభాగంలో ఆల్మట్టి కట్టిన తర్వాత వరద ప్రవాహ దినాల సంఖ్య బాగా తగ్గిపోయింది. ప్రస్తుత సామర్థ్యంతో సోమశిలను నింపాలంటే కనీసం రెండున్నర నెలల పాటు వరద పారాలి. అది అసాధ్యం. అందువల్లనే కృష్ణాకు ఎంత వరద వచ్చినా సోమశిల ఎండిపోయే కన్పిస్తున్నది. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కులకు పెంచితే, రోజుకు నాలుగున్నర టిఎంసిల నీరు పారించవచ్చు. దానివల్ల సోమశిలను కేవలం 15 రోజులలో పూర్తి సామర్థ్యానికి నింపవచ్చు. పెన్నా డెల్టాలో వానలు పడక పోయినా జూన్, జులై నెలల్లో ఒకసారి; నవంబరులో మరొకసారి కృష్ణా నీటిని సోమశిలకు తరలించే అవకాశం వుంది. నెల్లూరు జిల్లా రైతాంగానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు ఎంత అవసరమో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. రాజశేఖరరెడ్డి ఉద్దేశం ఒక్క సోమశిల నింపడం కాకపోయినా, ఇప్పటి కంటే ఎంతో మెరుగైన పరిస్థితి ఏర్పడుతుందన్నది మాత్రం వాస్తవం.

అయితే తెలంగాణా జిల్లా వాసులలో మాత్రం దీనిపై చాలా అనుమానాలున్నాయి. అవి అర్థం లేనివేమీ కావు. రాయలసీమకు నీరు తరలించడానికి చూపుతున్న శ్రద్ధ తెలంగాణా విషయంలో చూపడం లేదు అన్నది ప్రధాన ఆరోపణ. శ్రీశైలం ఎడమ వైపు నుంచి రాయలసీమకు నీరు పారుతుంది; కుడిప్రక్క నుంచి తెలంగాణాకు నీరు తరలించాలి. అందుకోసం అక్కడ కట్టిన సొరంగం సామర్థ్యం కేవలం నాలుగు వేల క్యూసెక్కులు మాత్రమే. అది నికర జలాలకు బొటా బొటిగా సరిపోతుంది. వరద నీటి ఆధారంగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు తలపెడుతున్నారు. మరి వాటికి నీటి సంగతేమిటి అన్న దానికి ప్రభుత్వం దగ్గర సరైన సమాధానం లేదు. సొరంగంలో ప్రెజర్ ఫ్లో ద్వారా నీటిని నడిపితే 12వేల క్యూసెక్కుల వరకు తరలించవచ్చు అని చెప్తున్నారు. కానీ సాధారణ ప్రవాహానికి నిర్మించిన సొరంగంలో ప్రెజర్ ఫ్లో ఎట్లా సాధ్యం? దీనితో రాజశేఖరరెడ్డి గారు కృష్ణా వరద నీరు సమస్తం రాయలసీమకు తరలించుక వెళ్తున్నారు అనే ఆరోపణకు అవకాశం ఏర్పడుతున్నది. మరొక ప్రక్క కృష్ణా డెల్టా వాసులలో కూడా కొన్ని అభ్యంతరాలున్నాయి. శ్రీశైలం నుంచి ఏ స్థాయిలో నీరు తరలిస్తారు అన్నది ప్రధాన సమస్య. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లు రెండూ పూర్తిగా నిండిన తర్వాత రాయలసీమకు నీరు తరలిస్తే ఎటువంటి పేచీ వుండదు. కానీ, శ్రీశైలం రిజర్వాయర్‌కు వచ్చిన నీటిని వచ్చినట్లే పోతిరెడ్డిపాడు ద్వారా తరలిస్తే మాత్రం కృష్ణా డెల్టా బీడు పడిపోతుంది. గత ఏడాది శ్రీశైలం రెగ్యులేటర్‌ను బలవంతంగా తెరిపించి మరీ నీటిని మళ్లించారు రాయలసీమ ఎమ్మెల్యేలు. ఆ తరహా దౌర్జన్యాలకు ఈ రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు అవకాశం కల్పిస్తుందన్నది డెల్టా రైతాంగం భయం. ఆ ప్రమాదం లేకుండా ఏ స్థాయి నుంచి నీటిని మళ్లించేది స్పష్టంగా పేర్కొనాలని కోరుతున్నారు వారు. అయితే ఆ విషయంలో రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పెద్దగా స్పందన చూపడం లేదు.

పోతిరెడ్డిపాడు వల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో అన్ని అనర్థాలూ వున్నాయి. దీనిపై టిడిపి, టిఆర్ఎస్‌లు రాజకీయంగా చేసే ఆరోపణలు, వేసే నిందలు పట్టించుకోవలసిన అవసరం లేదు; కానీ, దానివల్ల రైతాంగంలో కల్గుతున్న అనుమానాలను మాత్రం నివృత్తి చేసి తీరాలి. లేకుంటే భవిష్యత్తులో ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా కృష్ణా నీటి కోసం యుద్ధం జరగడం ఖాయం. చాలా ప్రమాదకరమైన పరిస్థితి అది. ఒక ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చడం కోసం మరొక ప్రాంతానికి అన్యాయం చేయడం మంచిది కాదు. రాష్ట్రంలో ప్రాంతాల వారీ మనస్పర్థలు అసలే మంచిది కాదు. ఒక సదుద్దేశంతో తలపెడుతున్న జలయజ్ఞం ఈ విపరీతాలకు దారితీయకుండా వుండాలంటే, ప్రభుత్వం భేషజాలకు పోకుండా నీటి విడుదలపై స్పష్టమైన విధానం అవలంభించాలి. అది ఎంత త్వరగా జరిగితే అంత మేలు.

## ఒంగోలు ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

కుంటే వెంటనే మీ ఇష్టం వచ్చిన చోటుకు బదలీ చేయండి; నా చేతిలో సూట్‌కేసు రెడీగా వుంది; ఎక్కడికైనా వెళ్లిపోతాను అని గట్టిగా చెప్పాడట బాలసుబ్రహ్మణ్యం. అతడి స్వరంలోని తీవ్రతను గమనించిన అరవిందరావు, ముఖ్యమంత్రికి విషయం చెప్పడంతో, విచారణ వద్దు అని చెప్పేశాడట. ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చే వారు, అధికారానికి వెరవకుండా సమాధానం చెప్పగలిగిన వారు ఇప్పటి తరం ఐపిఎస్ అధికారులలో వెతికినా కన్పించడం లేదు. ఆ కోవకు చెందిన పోలీసు మగతనం అంతరించి పోలేదని చాటి చెప్పిన బాలసుబ్రహ్మణ్యం గారిని మనసారా అభినందిస్తున్నాము.

## నిరాహారం

5వ పేజీ తరువాయి

కూడా చూడరు. కొంతమంది వైద్య ఉద్యోగులు డ్రా చేసి ఎఫ్‌టిఏ ఫైల్స్‌తో పాటు కాసులు ఇస్తే వాటిని అసలు పరిశీలించకుండానే పాస్ ఆర్డర్ ఇచ్చేస్తున్నారు. ఏసిబి చౌదరి గారూ తమరు ఒక్కసారి బుచ్చి ఎస్టీఓ ఆఫీసు వైపు చూడగలిగితే పెద్ద పెద్ద తిమింగలాలు దొరికే అవకాశం వుంది.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-5527494
e-mail: svsmarriagelinks@yahoo.com





# శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం

పెంచలకోన, రాపూరు మండలం, నెల్లూరు జిల్లా.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం





డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీమతి పనబాక లక్ష్మి
కేంద్ర ఆరోగ్యశాఖ
సహాయమంత్రి



శ్రీ శత్రుచర్ల విజయరామరాజు
రాష్ట్ర అటవీ శాఖామాత్యులు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
శాసనసభ్యులు, రాపూరు



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
శాసనసభ్యులు, నెల్లూరు



శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి
శాసనసభ్యులు, సర్వేపల్లి



శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా నియమించేందుకు
అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన
ప్రగతి రథసారథి, విజయాలకు వారధి
రాపూరు శాసనసభ్యులు, మాన్యులు

## శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి

నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు

### ప్రమాణ స్వీకారోత్సవం

25.12.2005 ఆదివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం,
పెంచలకోన, రాపూరు మండలం నందు జరుగును.
కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మరియు
భక్తమహాశయులకు ఇదే మా ఆహ్వానం.



నెల్లూరు శివకుమార్‌రెడ్డి
గోనుపల్లి, రాపూరు (మం)



మోదేపల్లి చంద్రావతి
చిత్తలూరు, చేజర్ల (మం)



చిల్లకూరు బాలకృష్ణారెడ్డి
ఆల్తుర్తి, పొదలకూరు (మం)



పీర్ల పెంచలయ్య
ఆదూరుపల్లి, చేజర్ల (మం)



సానెపల్లి చినపెంచలరెడ్డి
ప్రొద్దుటూరు, కడప జిల్లా



వెంకటరమణయ్య
కొనగలూరు, పొదలకూరు (మం)



పీర్ల సోమయ్య యాదవ్
దాచూరు, కలువాయి (మం)



కాండూరు చలపతిరావు
తాటిపల్లి, రాపూరు (మం)

**అమరా శ్రీరాములు శ్రేష్ఠి**
ఛైర్మన్
శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం